## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.12-04-2017.**

# ఆటోడ్రైవర్ నిజాయితీకి పోలీస్ కమీషనర్ గారి ప్రశంస

ప్రయాణీకులు తన ఆటోలో మర్చిపోయిన సొత్తుకు ఆశపడకుండా, తిరిగి ఆ సొత్తును పోగొట్టుకున్న వ్యక్తులకు అందించి తన నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ శ్రీ రేలంగి రామును ది.12.04.2017న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి, రివార్డును అందించి ప్రోత్సహించారు.

కుమ్మరిపాలెం, రావిచెట్టు సెంటర్‌కు చెందిన రేలంగి రాము గత 15 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ది.11.04.2017న తాడేపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు కోసూరి నాగరాజు మరియు అతని బందువు పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద (ఆటో నెం. ఏపి16 టిసి 5304)ను రాము ఆటోను  కిరాయికి మాట్లాడుకుని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఎక్కి బ్యారేజ్ అవతలగల తాడేపల్లిలో తన ఇంటివద్ద దిగిపోయారు. అయితే వారు వెంటతెచ్చుకున్న లగేజీ బ్యాగ్‌లోని ఒక పర్సును ఆటోలో మర్చిపోయి హడావుడిగా దిగిపోవడం జరిగింది. సదరు పర్సునందు రూ.1,550 నగదు మరియు 10 సవర్ల బంగారు ఆభరణాలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ తిరిగి విజయవాడ వస్తూ మార్గమధ్యంలో ప్రయాణీకులు మర్చిపోయిన పర్సును గమనించిన ఆటో డ్రైవర్, రేలంగి రాము కుమ్మరి పాలెం సెంటర్, పొట్టి శ్రీ రాములు స్టాట్యు వద్దగల ట్రాఫిక్ కానిస్టేబుల్ పి.సి 2178, ఎమ్.సురేష్‌కు అందించడం జరిగింది. వెంటనే ఆ కానిస్టేబుల్, దిగిన వారి వివరాలను, కనుకుని ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారి ద్వారా, కంట్రోల్ రూమ్‌కు మరియు సెట్లో ఎలర్ట్ చేయడం జరిగింది. పది నిముషాల వ్యవధిలో పర్సు పోగొట్టుకున్న వారు కంట్రోలు రూమ్‌కు వచ్చి తమ పర్సు పోయిన సంగతి తెలిపారు వెంటనే వారిని ఆర్.ఎస్.ఐ శ్రీ రాజేంద్ర ప్రసాద్ వద్దకు పంపి వారు పోగొట్టుకున్న వస్తువులను అందచేయడం జరిగింది.

నిరుపేద కుటుంబానికి చెందిన రేలంగి రాము ఇద్దరు ఆడపిల్లలు ఒక మగపిల్లవాడు సంతానం ఇతను గత 15 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ, తన భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు.

కష్టపడకుండా సంపాదించిన సొమ్ము అక్కరకు రాదని గ్రహించి, తన ఆటోలో లభించిన పర్సును  నిస్వార్ధంగా అప్పగించి తన నిజాయితిని చాటుకున్నాడు. సమాజంలో రేలంగి రాము లాంటి నిజాయితీ పరులు ఎంతోమంది ఉన్నారు. వీరందరు సమాజానికి ఎన్నో సందర్భాలలో తమ నిజాయితీని చాటుకుని ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. విలువైన వస్తువులను నిజాయితీగా వాటి సొంతవార్లకు అప్పగించిన ఆటో డ్రైవర్ రేలంగి రామును నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించి, రూ.2000/- నగదు బహుమతి ఇచ్చారు.సరైన సమయంలో స్పందించి వెంటనే, పోయిన వస్తువులను వారి యజమానులకు అందేందుకు కృషి చేసిన ట్రాఫిక్ కానిస్టేబుల్ పి.సి 2178 కూడా పోలీసు కమీషనర్ నగదు బహుమతి ఇచ్చి ప్రశంశించడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్. గారితో పాటు, ట్రాఫిక్ డి.సి.పి శ్రీ క్రాంతిరాణా టాటా ఐ.పి.యస్.గారు, ట్రిఫిక్ ఎ.సి.పి శ్రీ వెంకటేస్వర్లు ఒన్ ట్రాఫిక్-3, ఇనెస్పెక్టర్ శ్రీ మహేష్ గారు మరియు ఆర్.ఎస్.ఐ శ్రీ రాజేంద్ర ప్రసాద్ పాల్గోన్నారు.

--xx--